క్లుప్తంగా

జనసేన సభ్యత్వ నమోదు



నర్సంపేట రూరల్ : నర్సంపేటలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని నియోజకవర్గ నాయకుడు శివకోటి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్తకు భద్రత, భరోసా కోసం అధినేత పవన్‌కల్యాణ్ గొప్ప ఆలోచన చేశారన్నారు. రూ.5లక్షల జీవిత బీమా, ప్రమాదంలో రూ. 50వేల బీమాతో కూడిన జనసేన క్రియాశీలక సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 28లోపు సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన ఎదురబోయిన రవిచరణ్ ఇటీవల మృతి చెందాడు. కాగా సూపర్‌బజార్ మాజీ చైర్మన్ కంది వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10వేల సాయం ఆదివారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, కంది కృష్ణ చైతన్యరెడ్డి, రవి చైతన్యరెడ్డి, కందకట్ల సాంబయ్య, నాయకులు ఉన్నారు.

రూ.20వేలు..



సంగెం : మండల కేంద్రానికి చెందిన ఆగపాటి బుచ్చిమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ కంఠమహేశ్వర పరపతి సంఘం తరపున ఆదివారం రూ.10వేలు, మండల కౌండిన్య పరపతి సంఘం తరపున రూ.10వేలను బుచ్చిమల్లు కుటుంబానికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పులి వీరస్వామిగౌడ్, నాయకులు కోడూరు సదయ్య, బొమ్మగాని బుచ్చయ్య, కక్కెర్ల శరత్, ఆగపాటి శ్రీశైలం, ఆగపాటి రాజు, కోడూరు వెంకట్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోయూనియన్ ఆధ్వర్యంలో..



చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన వంగపండ్ల వివేక్ ఇటీవల మృతి చెందాడు. కాగా జల్లీకి చెందిన గణపతి యూత్ సభ్యులు ఆదివారం రూ.10వేల సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధ్యక్షుడు ఇండ్ల సునీల్, బెల్లి అశోక్, రాజు, జంపాల వీరన్న, అనిల్, దేవా, విజేందర్, సాంబరాజు, తదితరులు ఉన్నారు.

పాత మగ్దుంపురంలో..

మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాదాసి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆటో యూనియన్ నాయకులు ఆదివారం రూ. 26,700 సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్ద ఉపేందర్, ఉపాధ్యక్షులు వైనాల రాజేశ్, భిక్షపతి, కందిక శేఖర్, భాషా, నగేష్, తదితరులు ఉన్నారు.

చేయూత



నర్సంపేట రూరల్ : నర్సంపేటకు చెందిన ఫొటోగ్రాఫర్ శివకోటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా పట్టణంలోని ఉదయశ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06 బ్యాచ్ విద్యార్థులు శివకోటి కుటుంబాన్ని పరామర్శించి రూ.42,500 నగదు అందించారు. రాపోలు నాగేందర్, రాము, నరేష్, వికాస్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుల కుటుంబాలకు..

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని వడ్లకొండ గ్రామంలో 1997-98 బ్యాచ్‌కు చెందిన ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితులు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. వడ్లకొండకు చెందిన కొంగ సమ్మక్కకు పెళ్లయిన రెండు నెలలకే భర్త మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన చింతకాయల రాములు అనారోగ్యంతో మృతిచెందాడు. ఇరువురి స్నేహితుల కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబాలకు రూ.20వేల సాయంతోపాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. తోపుచర్ల ప్రవీణ్‌కుమార్, జుట్టుకొండ మధూకర్, చింతకాయల సురేష్, పట్టాపురం రాజకుమార్, మాడుగుల రమేష్, మహ్మద్ రఫీ, డెక్క రవిచందర్, కన్నె వీరేందర్, బైరి అశోక్, బైరి రంజిత్, మాచర్ల అనిల్, వల్లందాస్ రంగయ్య, చదల రాజు, వనందాసు రమేష్, భాస్కర్, నరకుడు రజిత తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నాయ్



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రైతుల పడిగాపులు

- వెంటాడుతున్న విద్యుత్ కోతలు
- ఎప్పుడు వస్తుందో.. పోతుందో తెలియదు
- ఆందోళనలో అన్నదాతలు



వెంకటాపూర్‌లో ఎండిపోతున్న మొక్కజొన్న పంట

సంగెం : అన్నదాతలకు విద్యుత్ కోతలు కత్తిమీద సాములమారింది.. పేరుకే 24 గంటల ఉచిత విద్యుత్.. కానీ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి.. దీంతో పనులన్ని పక్కకు పెట్టి బావుల దగ్గర పడిగాపులు కాస్తున్నారు.. యాసంగి పంటలు సాగు చేసిన రైతులకు కరెంట్ సరిగా రాక పంటలు ఎండుతుంటే వాటిని ఎలా కాపాడుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండడంతో సాగు చేస్తున్న పంటలు ఎండుతున్నాయి. దీంతో అన్నదాతల ఆశలన్ని ఆవిరైపోతున్నాయి. కరెంట్ రాదు వస్తే గంట కూడ ఉండడంలేదు. పగటిపూట విద్యుత్ కోసం రైతన్నలు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వచ్చినా అధిక లోడ్‌తో ఫ్యూజులు పోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో మొక్కజొన్న, వరి తదితర పంటలు ఎండిపోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కనీసం పగటిపూటనే నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను నిరంతరం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నెక్కొండ : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూరిపెల్లి, నాగారం గ్రామాల్లో శనివారం రాత్రి ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా మారిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిల్లో లేదని ఆయన విమర్శించారు. బిల్లుల కోసం సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సొంత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నివారించలేని కేసీఆర్ అప్ కీ బార్ కిసాన్ సర్కార్‌ను ఎలా సాధిస్తారని రేవూరి ప్రశ్నించారు. కేసీఆర్ పాలన నుంచి విముక్తి పొందడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ వడ్డేపల్లి నర్సింహరావు, మండల అధ్యక్షుడు సింగారపు సురేష్, ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌కుమార్, బీజేపీ నాయకులు పులి ప్రసాద్, కక్కెర్ల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



దుగ్గొండి : ఈ నెల14న ఎంసీపీఐ(యూ) రాష్ట్ర మాజీ కార్యదర్శి తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ముద్రించిన పోస్టర్‌లను ఆ పార్టీ నాయకులు మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ మాట్లాడారు. హైదరాబాద్ పట్టణానికి వలస పోయిన వారందరిని ఏకం చేసి 17 కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత తాండ్ర కుమార్‌కే దక్కుతుందన్నారు. వారి సేవల స్మరణ కోసం హైదరాబాద్‌లో జరగనున్న ప్రథమ వర్ధంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుసుంబ బాబురావు, సింగతి మల్లికార్జున్, తుమ్మలపెల్లి రాజు, వడ్డె ప్రమోద్, పేరబోయిన రాజు, స్వామి, బుచ్చయ్య పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

కామ్రేడ్ తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 14నుంచి 20వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే వేడుకలను విజయవంతం చేయాలన్నారు. సభ్యులు మొర్రి శ్రీను, వెంకట్‌రెడ్డి, అచ్చానాయక్, సాంబయ్య, రాజిరెడ్డి ఉన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్

రాయపర్తి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈనెల 14న దేవరుప్పుల మండలం నుంచి నిర్వహించనున్న హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవరుప్పుల మండలం నుంచి ప్రారంభమై మధ్యాహ్నం విస్నూర్‌లో భోజన విరామం అనంతరం పాదయాత్రగా పాలకుర్తిలో రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, మచ్చ నీలయ్య, చిర్ర మల్లయ్య, చెరుకూరి నాగేశ్వర్‌రావు, ఇల్లందుల భగవాన్, డైరెక్టర్ కుంట రమేష్, మహమూద్, అఫ్రోజ్‌ఖాన్, ఊగ మునిత, సాజహాన్, గుగులోత్ శ్రీనివాస్, వల్లపు కుమార్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు, అర్చకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని ధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలోని అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5.30గంటలకు సుప్రభాత సేవ, 7.45 గంటలకు అష్టాభిషేకం, 8.45 గంటలకు హారతి, 9.30గంటలకు ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం హోమాలు, భక్త కీర్తనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, బొద్దుల దివాకర్, మాదారపు చంద్రశేఖర్, బాల్నె సర్వేశం, వంగేటి గోవర్ధన్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, చింతల నిరంజన్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్,పాలకుర్తి శ్రీనివాస్, అనంతుల రాంనారాయణ, దేవాలయ గురుస్వాములు సంజీవరావు, బాబురావు, యాదగిరి, నాగరాజు, వెంకట్రాజం, అంకూస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వార్షికోత్సవ పూజలు

ఖానాపురం : మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవ పూజలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. సోమవారం(నేడు) ఉదయం ఐదు గంటలకు హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నదానం సొసైటీ ఆవరణలో ఉంటుందని బాధ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ముమ్మరంగా పంటల నమోదు



పంటల వివరాలు నమోదు చేస్తున్న సంతోష్

ఖానాపురం : మండల వ్యాప్తంగా యాసంగిలో రైతులు సాగు చేసిన పంటల నమోదును వ్యవసాయ అధికారులు ముమ్మరం చేశారు. యాసంగిలో రైతులు ఏఏ పంటలను సాగు చేశారనే అంశాలను సేకరిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా యాసంగి పంటల నమోదులో భాగంగా నాటువేసే పద్ధతిలో 6,400 ఎకరాలు, వెదజల్లే పద్ధతిలో 2,100 ఎకరాల్లో వరి, మొక్కజొన్న 2,500 ఎకరాలు, ఆయిల్‌పాం 135 ఎకరాలు, చిరుధాన్యాల్లో జొన్నలు, సజ్జలు 16 ఎకరాలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు నమోదు చేశారు. పంటల నమోదు కానీ రైతులు ఏఈఓలకు సహకరించాలని క్లస్టర్ అధికారులు కోరుతున్నారు.

సర్కారు ఆస్పత్రిలో సౌకర్యాలు నిల్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- పీహెచ్‌సీలో సిబ్బంది కొరత
- తుప్పు పడుతున్న వైద్యపరికరాలు
- పట్టించుకోని శాఖ అధికారులు

చెన్నారావుపేట : 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అని సినీ గేయ రచయిత చెప్పిందే జరుగుతోంది.. పేరుకే ప్రభుత్వ దవాఖాన.. అందులో అన్ని సౌకర్యాలు ఉన్నట్లే అనిపిస్తోంది.. కానీ సరైన సౌకర్యాలు, సిబ్బంది లేక వైద్యసేవలు అందని తీరుగా మారుతోంది. పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మండల కేంద్రాలలో ఏర్పాటు చేసింది. పలుమార్లు సిబ్బంది కొరత ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సకల సౌకర్యాలతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోజు వారిగా 100కు పైగా ఓపీ

చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 గ్రామ పంచాయతీలు, 51తండాలు, శివారు గ్రామాలకు ప్రజలకు వైద్య సేవలు అందించాలి. నిత్యం ఓపీ సుమారుగా 100కు పైగా నమోదు అవుతోంది. గర్భిణులు, చిన్న పిల్లలకు టీకాలు, షుగర్, బీపీ రోగులతో పాటు పలు రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. కాని ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు కోసం రక్త, మూత్ర పరీక్షలు చేయడానికి ల్యాబ్, అందులో పరికరాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించడానికి, పరీక్షలు చేయడానికి ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది లేదు. దీంతో ఎలాంటి పరీక్షలు చేయకుండానే మందులు అందిస్తున్నారు. మందులు అందించడానికి ఫార్మసిస్ట్ లేకపోవడం విశేషం.

సిబ్బంది కొరత

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సిబ్బంది కొరతతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వైద్య సేవలను విస్తృత పరుస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆస్పత్రులకు సరిపడా సిబ్బంది ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, సూపర్‌వైజర్-2, హెల్త్ అసిస్టెంట్-4, ఫస్ట్ ఏఎన్ఎం-6, సెకండ్ ఏఎన్ఎం, అటెండర్ ఒక్కొక్కరు అవసరం ఉంది. అలాగే కొన్ని గ్రామాలలో ఆశావర్కర్లను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి ఇంతవరకు ప్రభుత్వం సిబ్బందిని నియమించలేదు. దీంతో మెరుగైన వైద్య సేవలు అందించలేకపోతున్నారు.

తుప్పు పడుతున్న పరికరాలు

ల్యాబ్ పరీక్షలు చేయడానికి పరికరాలు ఉన్నప్పటికీ టెక్నీషియన్ లేక వాటిని వాడలేక తుప్పు పడుతున్నాయి. అలాగే ప్రసూతి చేయకపోవడంతో పిల్లల కోసం వార్మర్ (బరువు తక్కువ పుట్టే పిల్లల కోసం వాడే పరికరాలు) సైతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

కొట్టుమిట్టాడుతున్న అసౌకర్యాలు..

పేరుకే ఆస్పత్రి మంచిగా కనిపిస్తున్న అందులో అన్ని అసౌకర్యాలే దర్శనమిస్తున్నాయి. మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, గదుల కొరత, నీటి వసతి, ఆస్పత్రి చుట్టూ చెట్ల పొదలతో దర్శనమిస్తుంది. ఇటీవల రెండు పర్యాయలు పాములు ఆస్పత్రిలోకి రావడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు.

సౌకర్యాలు కల్పించాలి

ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ తప్పనిసరి, వారితో మిగితా సిబ్బంది అవసరం ఉంది. ఖాళీల భర్తీపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. సిబ్బంది ఉంటే మెరుగైన వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుంది. అలాగే ఆస్పత్రిలో అనేక అసౌకర్యాలు ఉన్నాయి. నిధులు కేటాయించి సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలి.

\- సరోజ, వైద్యురాలు

పేరుకే ప్రభుత్వ ఆస్పత్రి



ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు అందుబాటులో సిబ్బంది లేరు. దీంతో మెరుగైన సేవలు అందడం లేదు. అన్ని రకాల పరీక్షలు చేయడానికి వైద్య సిబ్బందిని, పరికరాలు ఏర్పాటు చేయాలి. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు దృష్టి సారించాలి.

\- మంద యాకయ్య, స్థానికుడు

గడ్డివామి దగ్ధం

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు తన పశువుల కోసం రూ.30వేల విలువైన పశుగ్రాసం నిల్వ చేసుకున్నాడు. ఆదివారం ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న గడ్డివామికి నిప్పంటుకుంది.. కాలనీ వాసులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాలేదు. దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పశుగ్రాసం మొత్తం కాలిబూడిదైంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

మహాశివరాత్రి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ

గూడూరు : మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో ఈ నెల 16నుంచి 18వరకు మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి తెలిపారు. సనాతన శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 16న గురువారం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 6గంటలకు గణపతి పూజ, రుద్రహోమం మధ్యాహ్నం 12గంటల వరకు జరుగును. ఈ నెల 17న శుక్రవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 9 గంటలకు రుద్ర, చండీ, నవగ్రహ, యోగినీ భైరవి హోమాలు నిర్వహిస్తారు. 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు అభిషేకములు, 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, 10 గంటలకు గణపతి, రుద్ర హోమం, సాయంత్రం 6 గంటలకు పార్వతీ పరమేశ్వరుల ఎదుర్కోలు, రాత్రి 8 గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి 11 గంటలకు ఆలయ కాపరి వీరభద్ర హెచ్చరిక, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ రుద్రాభిషేకం పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన పూజారి భానుప్రకాష్‌శాస్త్రి, సతీష్‌పాండ్యే తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బీరం శ్రీపాల్‌రెడ్డి, ప్రతినిధులు పెసరి శివ, గాదె సాగర్, మండల మల్లేష్, గంప యుగంధర్, ఎలమందల శ్రీనివాస్, నూకల సురేందర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాయపర్తి: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చెన్నారావుపేట: హైస్కూల్‌లో..

రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత పాఠశాలలో కలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు రంగారావు, విజయలక్ష్మి, జయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, డేనియల్, కిషన్‌రావులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభ్యున్నతికి బాటలు వేసిన పాఠశాలను ఎప్పటికీ మరిచిపోమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు రవి, పైజూర్ రహ్మాన్, మైబూరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, ప్రవీణ్, ప్రణయశ్రీ, సునీత, భిక్షపతి, యూసుఫ్, ఎలిశోజు రవి, మచ్చ సత్యం తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో 1997-98 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పెండ్లి ప్రభాకర్‌రెడ్డి, వట్టి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ఐసీ రవి, ఆవుల చెన్నమల్లు, గుళ్లపెల్లి విజేందర్, కర్ణాకర్, రహిమోద్దిన్, శ్రీను, రాజేంద్రప్రసాద్, రాజు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

నల్లబెల్లిలో..



నల్లబెల్లి: గురువులతో పూర్వ విద్యార్థులు

నల్లబెల్లి : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక రైతు వేదికలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎండీ సర్వర్, మాలోత్ దేవా, యాదయ్య, పురాం భద్రినాధ్, పిట్టల శ్రీకాంత్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. అంతకుముందు పూర్వ ప్రధానోపాధ్యాయుడు ఎండీ సర్వర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నానబోయిన రాజారాంతో పాటు పూర్వ విద్యార్థులు పుల్లూరి శివప్రసాద్, ఉడుత రాజేందర్, తౌర్రూరు రామన్న, అరిగల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మ శ్రీనివాస్ రెడ్డి, రాజు, నడిగొట్లు మురళి, పాడేటి సాగర్, పరికి త్యాగరాజు, భూక్యా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఓటు అడిగే హక్కు 'చల్లా'కు లేదు

- పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల : దళితులను ఓటు అడిగే హక్కు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని ఆలేరు పాలక్, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. దమ్ముంటే హుజురాబాద్ ఉప ఎన్నికల మాదిరిగా పరకాల నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని ఇచ్చిన తర్వాతనే ఓటు అడగాలని సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 40, 43 బూత్ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఆర్‌పీ జయంత్‌లాల్ అధ్యక్షతన కూరగాయాల మార్కెట్‌లోని శక్తి స్థల్ వద్ద బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ నియంత పాలన పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్న దృష్ట్యా ప్రత్యామ్నాయంగా బీజేపీ బలమైన శక్తిగా ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పాలక్, కొత్తగూడెం అసెంబ్లీ పాలక్ దేవునూరి మేఘనాథ్, పరకాల పట్టణ ఇన్‌చార్జ్ మేకల రాజవీర్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్ మల్లయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్, బోడ బాలు, భూస అశోక్‌యాదవ్, వల్లెపు శ్రీనివాస్, బోడ బాలరాజ్, పూల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.